# క్రీ॥శ 400 నుండి 1600 మధ్యకాలంలో క్రైస్తవ్యం వ్యాపించిన విధానం

పిల్లలకు బోధించేవారు H4b2 చదవాలి.

1. **క్రైస్తవ్యం యొక్క ప్రాచీన చరిత్రను మీ సంఘానికి బోధించడానికి మిమ్ములను మీరు ప్రార్థన తోనూ దేవుని వాక్యం తోనూ సిద్ధపర్చుకొండి.**

**ప్రార్థన:** "ప్రభువైన యేసూ నీవు దేశాలనూ మరియు జనాంగాలను ఏ విధంగా ఆశీర్వదించావో చరిత్రలో నుండి మేం నేర్చుకోవడానికి సహాయంచేయి."

**అపొ.కా.19:11-28** చదివి క్రైస్తవ్యం విగ్రహారాధనను వ్యతిరేకించినప్పుడు ఏం జరిగిందో చూడండి.

- యేసును ఘనపర్చడానికి దేవుడేం చేశాడు? *(11, 12 వచనాలు చూడండి)*
- అవిశ్వాసులైనవారు దయ్యాలను వెళ్ళగొట్టడానికి యేసునామాన్ని ఉపయోగించుకొన్నప్పుడు ఏం జరిగింది? *(13-17 వచనాలు)*
- మాయ మంత్రాలను ఉపయోగించిన వారు విశ్వాసం లోకి వచ్చినప్పుడు ఏం చేయాలి? *(18-20 వచనాలు)*
- అన్యులైన యాజకులు మరియు మతాచారులు ఏం చేయడానికి ప్రయత్నిస్తారు? *(21-28 వచనాలు)*

## క్రీ॥శ 400-800 మధ్య క్రైస్తవ్యం

ఆసియావాసులు పశ్చిమదేశాలకు వెళ్తుండగా కొన్ని అన్యజనాంగాలు రోమా సామ్రాజ్యాన్ని ఆక్రమించుకొన్నాయి. దానిని బలహీనపర్చాయి. ఇది క్రైస్తవ్యాన్ని చాలా రకాలుగా ప్రభావితం చేసింది.

- అన్యులు సువార్తను విన్నారు. వారిలో చాలామంది విశ్వాసులయ్యారు.
- సంఘాలు కాక మఠాలువిశ్వాసానికి మరియు శిక్షణకు కేంద్రాలయ్యాయి.
- ఐర్లాండ్‌లోని "సెల్ట్"లు మఠాలను ప్రారంభించి ఐరోపా అంతటా సువార్తను ప్రకటించారు.
- సెల్ట్‌లు అక్షరాస్యతను పెంపొందించారు. బైబిల్‌ను మరియు ఇతర గ్రంథాలను స్థానిక భాషలలోకి అనువదించారు.
- దక్షిణాసియాలో క్రైస్తవ సహవాసాలు స్థాపించబడ్డాయి.
- మధ్య ఆసియాలోని "నెస్టోరియన్" క్రైస్తవులు మత సంబంధమైన విద్యాలయాలను స్థాపించారు.
- క్రీ॥శ 845 వరకు చైనాలో "నెస్టోరియన్ క్రైస్తవ్యం" అభివృద్ధి చెందింది.
- 8వ శతాబ్దంలో రోమా చక్రవర్తియైన ఛార్లెమాగ్నె క్రైస్తవ్యాన్ని అభివృద్ధి పరిచాడు.

ఈ లోకంలో తన శిష్యులు ఏమి ఎదుర్కొవల్సి వస్తుందని యేసు చెప్పాడో **మత్తయి 24:6-14లో చూడండి.**

- దేశాల మధ్య ఏం జరుగుతుంది? *(6, 7 వచనాలు చూడండి)*
- వివిధ దేశాలలో ఉన్న క్రీస్తు శిష్యులకు ఏం జరుగుతుంది? *(9 వ)*
- క్రైస్తవ్యాన్ని గూర్చి విన్న అనేకులు ఏం చేశారు? *(10 వ)*
- అనేకులు వెనుకకు మరలడానికి ఏమి కారణమౌతుంది? *(11,12 వ)*
- ఆ సమయంలో యేసు యొక్క నిజమైన శిష్యులు ఏం చేయవల్సి ఉంటుంది? *(13 వ)*
- సువార్తకు ఏం జరుగుతుంది? *(14 వ)*

## క్రీ॥శ 800-1200 మధ్య క్రైస్తవ్యం

ఉత్తరానికి చెందిన వైకింగ్‌లు ఐరోపాలోని ధన సమృద్ధి గల ప్రాంతాలను ఆక్రమించుకొన్నారు. అక్కడి మఠాలను ధ్వంసం చేశారు. ఆ తర్వాత ఆసియా మరియు ఐరోపాలను ఇస్లాం వశపర్చుకొంది. ఈ విషయాలన్నీ క్రైస్తవ్యం పై అనేక ప్రభావాలు చూపించాయి.

- 'వైకింగ్'లు ఎంతోమంది క్రైస్తవులను బందీలుగా పట్టుకొని పోయారు వారినుండి సువార్తను తెలుసుకొన్నారు.
- తిరిగి ఐరోపా అంతటా క్రైస్తవ్యం వ్యాపించడం మొదలైంది.
- ఎంతోమంది రాజులు మరియు వివిధ ప్రజా సంఘాలు కనీసం నామకార్థంగానైనా క్రైస్తవులయ్యారు.
- ఐరోపా కన్నా ఆసియాలోనే క్రైస్తవ్యం ఎక్కువగా వ్యాపించింది.
- కొంతకాలం ఇస్లామ్ క్రైస్తవ్యాన్ని సహించింది కాని ఆ తర్వాత తీవ్రంగా వ్యతిరేకించడం, అణచివేయడం మొదలుపెట్టింది.

**గమనిక:** అనేక ఆసియా దేశాలకు మరియు ఆసియా ప్రజలకు నెస్టోరియన్ క్రైస్తవులు మంచి ప్రభావ వంతమైన మిషనెరీలయ్యారు. ఎందుకంటే వారు క్రింది వాటిని చేశారు.

- వారిలో చాలామంది మిషనెరీలు లేదా సువార్తికులు స్వయం పోషకులైన వ్యాపారస్థులు మరియు వ్యాపారవేత్తలు
- అవిశ్వాసులను ఒప్పించడానికి కావల్సిన దర్శనాలను మరియు అద్భుతాలను వారు దేవుని నుండి ఆశించి, దేవుని మీదనే ఆధారపడ్డారు.
- చాలా ప్రాంతాలలో వారు విద్య మరియూ ఆరోగ్య సంబంధమైన సేవలందించారు.
- ప్రమాదకరమైన స్థలాలలో వారు మతాలను నెలకొల్పారు.
- కాపరులకు మరియు సంఘ సభ్యులకు నిరంతరం శిక్షణను మరియు మార్గదర్శకత్వాన్ని అందించారు. అయితే వారు చేసిన పనులన్నీ క్రింది కారణాల వల్ల ధ్వంసమయ్యాయి.
- వారు బైబిల్‌ను స్థానిక భాషలలోకి అనువదించలేదు.
- వారి వారి సంఘాలలో స్థానికులు నాయకత్వం వహించకుండా చేశారు.
- స్థానిక సంఘాలలోని ప్రజలు తమ సంస్కృతి సంప్రదాయాలతో దేవున్ని ఆరాధించడానికి వారు అనుమతించలేదు.
- స్థానికులలో చాలా మంది అవిశ్వాసులు మరియు నామకార్థపు సంఘస్థులుగా ఉండేవారు వారు కేవలం ఐశ్వర్యం మరియు అధికారం కొరకే జీవించేవారు.

## క్రీ॥శ 1200–1600 మధ్య క్రైస్తవ్యం

ఐరోపా మరియు ఆసియా ఖండాలలోని క్రైస్తవ నాయకులకు బైబిల్ అన్ని భాషలలోకి అనువదించబడడం మరియు సాధారణ మానవులు దేవుని వాక్యం చదవడం ఇష్టం కాలేదు. ఇది క్రైస్తవ్యం పై చాలా చెడు ప్రభావాలు చూపించింది.

- రాజులు మరియు పోప్‌లు తమ సంపదనకు మరియు అధికారాన్ని పెంచుకొనేందుకు మతాన్ని రాజకీయాలతో కలిపేసేవారు.
- క్రీ.శ.1095 మరియు 1350ల మధ్య ఐరోపావారు ముస్లింలకు, యూదులకు, ఆసియా క్రైస్తవులకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మించారు. వారిలో చాలామందిని హత్యచేసి వారి స్థలాలను, పొలాలను ఆక్రమించుకొన్నారు.
- యుద్ధంలో ఓడినప్పుడు మధ్య ఆసియాలో చాలాభాగం ఇస్లాం మతాన్ని స్వీకరించింది.
- చైనాలో నెస్టోరియన్ క్రైస్తవ్యం క్రీ॥శ 1368లో మింగ్ రాజవంశం చేత పూర్తిగా తుడిచివేయబడింది.
- క్రీ.శ.1336–1405ల మధ్య పరిపాలించిన టాయర్‌లెన్ అనే ముస్లిం చక్రవర్తి ఆసియాలో క్రైస్తవ్యాన్ని చాలా వరకు నిర్మూలం చేశాడు.
- ఫ్రాన్సిస్‌స్కన్ మరియు డొమినికన్ క్రైస్తవులు ముస్లింల మధ్య సేవచేయడానికి శాంతి పూర్వక మార్గాల కొరకు అన్వేషించారు.

**2. రాబోయే వారం కొరకు మీ జత పనివారితో కలిసి కార్యక్రమ ప్రణాళికలను రూపొందించుకొండి.**

ఈ అధ్యయనం యొక్క మొదటి భాగాన్ని అందరు కలిసి చదివి క్రైస్తవులు చేయవల్సిన పనులు చెప్పండి. మీ సమాజంలో కూడ అటువంటి పనులు చేయడానికి మీరు మరియు మీ తోటి విశ్వాసులు ఏం చేస్తారో ఆలోచించి, కార్యక్రమాన్ని రూపొందించుకొండి.

మీరు శిక్షణనిస్తున్న కాపరులను కలుసుకొని వారికి ఈ అధ్యయనం ద్వారా సంఘచరిత్రను వివరించండి. లేదా వారికి అవసరమైన మరేదైనా అంశాన్ని బోధించండి.

**3. మీ జత పనివారితో కలిసి రాబోయే ఆరాధనా కార్యక్రమం కొరకు ప్రణాళికను సిద్దపర్చుకొండి.**

ఈ అధ్యయనం మొదటిభాగంలో పేర్కొనబడిన వాక్యభాగాలను విశ్వాసులందరు కలిసి చదవాలి, యేసును గూర్చిన సువార్తను అపొస్తలులు ఎలా వ్యాపింపజేస్తారో తెలుసుకోవాలి.

క్రైస్తవ చరిత్ర యొక్క మధ్యకాలంలో అంటే క్రీ॥శ 1200–1600 మధ్యగల 400 సంవత్సరాలలో విశ్వాసులు ఏవిధంగా సువార్తను ప్రకటించారో వివరించండి.


శ్రమలు మరియు తిరస్కారం అనుభవించే సమయాలలో దేవుని యెడల నమ్మకంగా ఉండడానికి ఆయన తమకెలా సహాయపడ్డాడో విశ్వాసులు సాక్ష్యమివ్వాలి.

పిల్లలు తాము సిద్ధపర్చుకొన్న నాటికను ప్రదర్శించాలి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి ప్రకటన 20:4 చదవండి మరియు యేసు ఒక హతసాక్షి అనీ ఆయన కొరకు మరణించేవారంతా ఆయనతో పాటు రాజ్యమేలుతారని క్లుప్తంగా వివరించండి.

మత్తయి 10:32 అందరు కలిసి కంఠస్థం చేయండి.

ఇద్దరు ముగ్గురు ఒక గుంపుగా చేరి ప్రార్థించండి. ప్రణాళికలు రూపొందించుకొండి మరియు ఒకరినొకరు ప్రోత్సహించుకొండి.




*ఐరోపాలోని క్రైస్తవ్యంలో చాలా భాగాన్ని 'వైకింగ్'లే నాశనం చేశారు.*
*అయితే వారిలో కూడ చాలామంది ఆ తర్వాత క్రైస్తవులయ్యారు.*

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net